క్లుప్తంగా

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిశీలిస్తున్న కమిషనర్ వేణుమాధవ్

సుల్తానాబాద్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ సూచించారు. పట్టణంలోని పూసాలలో పలు కాలనీల్లో రోడ్డుపైకి వచ్చిన పిచ్చి మొక్కలను బుధవారం చదును చేయించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వస్తాయని, నీటి నిల్వ లేకుండా ప్రతి ఇంటి యజమాని సభ్యులు చూసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు గాజుల రాజమల్లు, పలువురు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

పెద్దపల్లిరూరల్: రానున్న స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ పిలుపునిచ్చారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ధీటుగా ఓటర్లు మద్దతిచ్చి అండగా నిలిచినందుకు పెద్దపల్లిలో బుధవారం కృతజ్ఞత సభ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసిన గోమాసె శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పాల్గొన్నారు. నాయకులు చిలారపు పర్వతాలు, గొట్టిముక్కుల సురేశ్ రెడ్డి, వెంకటేశం, లక్ష్మణ్, దాడి సంతోష్, పోచం, మేకల శ్రీను, రాజగోపాల్, నాగరాజు, శ్రీనివాస్, మహేశ్, సంపత్‌రావు, మహంతకృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

రామగిరి: మండలంలోని నవాబ్‌పేట గ్రామానికి చెందిన కొట్టె రాజయ్యకు రూ.2,10,000 విలువ గల ఎల్‌వోసీ అందజేశారు. అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజయ్య సాయం కోరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సంప్రదించగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి ఎల్‌వోసీని బుధవారం మంత్రి సహాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యుడికి అందజేశారు. ఎల్‌వోసీ మంజూరు చేయించిన మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సుల్తానాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందివ్వాలని సీఐటీయూ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాక మహేశ్ కోరారు. రాష్ట్ర పిలుపు మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. లక్ష్మణ్, రామ్మూర్తి, రాజేశ్వరి, శీను, ఓదెలు, బ్రహ్మచారి, మహేందర్, రాజమౌళి, రమేశ్, ప్రసాద్, సంపత్, స్వామి, లచ్చయ్య పాల్గొన్నారు.

వన సంరక్షణతో భవిష్యత్ భద్రం

జూలపల్లి: మొక్కలు రక్షిస్తేనే భవిష్యత్ భద్రంగా ఉంటుందని ఎంపీడీవో పద్మజ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ విద్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీలతతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి మొక్కలు నాటాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంటు మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ మరమ్మతు పనులకు నిధులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో మరమ్మతు పనులు చేయించడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో దివ్యదర్శన్, ప్రిన్సిపాల్ రాఘునాథ్ తెలిపారు. డ్రింకింగ్ వాటర్ కోసం రూ.లక్ష, రిపేర్ల కోసం రూ.9లక్షలు, రిపేర్, మెయింటెనెన్స్, డయాస్ ఫంక్షన్ హాల్, టాయిలెట్స్‌కు రూ.2.50లక్షలు, ఎలక్ట్రికల్ వైరింగ్ కోసం రూ.3.70లక్షలు అంచనా విలువను పంపించగా రూ.8లక్షలు మంజూరైనట్లు వారు వెల్లడించారు. ఈ నిధులతో పనులు చేపట్టేందుకు ఎంపీడీవో, ప్రిన్సిపాల్, పీఆర్ జేఈ సతీశ్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

గోదావరిఖనిటౌన్: ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో జోన్‌లో 51వ ర్యాంకు సాధించిన స్థానిక గాంధీపార్క్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసిన మహేందర్‌ను బుధవారం పాఠశాలలో సన్మానించారు. డీటీఎఫ్ నాయకులు కిరణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, రవి, రమేశ్, ప్రతాప్‌చారి, మల్లయ్య, స్వరూప్‌చంద్, రాంబాబు, దత్తమూర్తి పాల్గొన్నారు.

వారసంతలో సౌకర్యాలు కరువు

- పది గ్రామాలకు అనుకూలంగా పొత్కపల్లి సంత
- 40ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని వైనం
- ఇబ్బందుల్లో చిరు వ్యాపారులు, వినియోగదారులు



పొత్కపల్లి వారసంత

ఓదెల: మండలంలోని పొత్కపల్లి వారసంతలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. గ్రామంలో 40ఏళ్లుగా ప్రతీ శనివారం వారసంత జరుగుతుంది. వారసంతకు గుంపుల, గూడెం, బాయమ్మపల్లె, ఇందుర్తి, శానగొండ, రూపునారాయణపేట, మడక, జీలకుంట, కొమిర గ్రామస్తులు వస్తారు. అలాగే ఉశన్నపల్లె, గంగారం, జమ్మికుంట, గుంపుల, హుజూరాబాద్ గ్రామాల నుంచి చిరు వ్యాపారులు ఈ సంతలో కూరగాయలు విక్రయిస్తారు. అయితే చిరు వ్యాపారులకు, 10 గ్రామాల వినియోగదారులకు సరిపోయేంత స్థలం లేదు. ఎలాంటి షెడ్లు నిర్మించలేదు. నీటి సౌకర్యం కల్పించలేదు. దీంతో అన్నిరకాలుగా ఇబ్బంది పడుతున్నారు. సంతకు సరిపోయే స్థలం కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం సంత గ్రామపంచాయతీ ఆధీనంలో జరుగుతోంది.

40ఏళ్లుగా వారసంత నిర్వహణ..

సంతలో ప్లాట్‌ఫాంలు లేకపోవడంతో చిరు వ్యాపారులు నేలపైనే కూర్చొని కూరగాయలు అమ్ముతున్నారు. ఎండాకాలంలో ఎండల తీవ్రతకు చిరు వ్యాపారులు, వినియోగదారులు వడదెబ్బకు గురవుతున్నారు. 40ఏళ్ల నుంచి సంత కొనసాగుతున్నప్పటికీ సంతలో కనీసం షెడ్లు ఏర్పాటు చేయలేదు. నీడ సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయాలని వినియోగదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వర్షం కురిస్తే బురదతో ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. ప్రతీవారం పంచాయతి సిబ్బంది చిరు వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించాలని సంతకు వచ్చే పది గ్రామాల ప్రజలు, వ్యాపారులు కోరుతున్నారు.

షెడ్లు నిర్మించాలి



పొత్కపల్లి సంతలో షెడ్లు నిర్మించాలి. 40ఏళ్ల నుంచి సంత నడస్తున్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు. చుట్టూ 10గ్రామాలకు అనుకూలంగా ఉండే సంతలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
– గొస్కి కుమార్, మడక

ఇబ్బంది పడుతున్నారు



పొత్కపల్లి వారసంతలో సౌకర్యాల ఏర్పాటు విషయంలో మార్కెట్‌శాఖ పట్టించుకోవాలి. చాలా ఏళ్లుగా సంతలో షెడ్ల నిర్మాణాలు, ప్లాట్‌ఫాం, మంచినీటి సౌకర్యం కల్పించలేదు. వ్యాపారులు, చుట్టుపక్కల గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. – నీర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ, రూపునారాయణపేట

పంచాయతీ నిధులు రాలేదు

పొత్కపల్లి గ్రామంలో ప్రతీ శనివారం జరిగే వారసంత అభివృద్ధికి ఎలాంటి నిధులు లేవు. ఏడాదికోసారి వేలం నిర్వహిస్తాం. ఈసారి ఎవరూ రాలేదు. ప్రతీ వారం రూ.2, 3వేలు చిరు వ్యాపారుల వద్ద జమ చేస్తాం. మార్కెట్ అభివృద్ధికి జీపీ నిధులు రాలేదు.
– మహ్మద్ జాహీద్, కార్యదర్శి, పొత్కపల్లి

మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలి



సుల్తానాబాద్‌రూరల్: నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లిరూరల్: గౌరెడ్డిపేటలో సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌రూరల్: నాటిన మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో వన మహోత్సవంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా సుల్తానాబాద్ మండలంలో 1.25లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగయ్య, సెక్షన్ ఆఫీసర్ మంగిలాల్, ప్రిన్సిపాల్ రాఘునాథ్‌రెడ్డి, నాయకులు అన్నయ్యగౌడ్, ప్రకాశ్‌రావు, సతీశ్, పులి అనూష, జానీ, కాల్వల శ్రీనివాస్, వెంకటేశ్, దీకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

వన మహోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు పలువురు వినతిపత్రాలు ఇచ్చారు. గత ప్రభుత్వం 2023లో 61ఏళ్లు పైబడిన వారి వారసుల నియామకం కోసం జీవో జారీచేయగా నేటికీ అమలు కాలేదని, వెంటనే ఉత్తర్వులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వీఆర్‌వోలు జనార్దన్, రవీందర్, రహీం, భాగ్యలక్ష్మి శంకర్ కోరారు.

మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ బస్సు కోసం..

గర్రెపల్లిలోని మోడల్ స్కూల్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ముఖ్యంగా కనుకుల-గర్రెపల్లి, కొదురుపాక-గర్రెపల్లి మీదుగా దాదాపు 150మంది విద్యార్థులకు పైగానే వస్తుంటారని, బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు విన్నవించారు. సీడబ్ల్యూసీ గోదాంలో పని చేస్తున్న హమాలీలు తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

పెద్దపల్లిరూరల్: ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోందని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. కాగా బుధవారం డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. రాఘవాపూర్ పీహెచ్‌సీ వైద్యురాలు మమతతో పాటు వైద్యసిబ్బంది, పంచాయతీ అధికారులతో కలిసి పర్యటించారు. వార్డుల్లో తిరిగి జ్వరపీడితులతో మాట్లాడారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ రామ్మూర్తి, కౌన్సిలర్లు సంపత్, మల్లయ్య, నాయకులు శ్రీనివాస్, అభిలాష్, జగదీశ్, కరుణాకర్, మల్లేశ్, సాగర్, శరత్, కనకయ్య పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



మంథని: ర్యాలీలో సీఐటీయూ నాయకులు

మంథని: కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త డిమాండ్స్ డేలో భాగంగా మంథని పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్, ఆర్ల సందీప్, బావు రవి, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, అంజయ్య, అనిల్ పాల్గొన్నారు.

రామగుండం: డిమాండ్ల సాధనపై బుధవారం సీఐటీయూ ప్రతినిధులు తహసీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతి, అంతర్గాం మండల కమిటీ కార్యదర్శి తూడూరి శ్రీనివాస్‌గౌడ్, నర్సింగరావు, పోశం, మల్లేశం ఉన్నారు.

ధర్మారం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ డిమాండ్స్ డేను పురస్కరించుకుని సీఐటీయూ జిల్లా నాయకులు సీపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రజితకు వినతిపత్రం అందించారు. నాయకులు రాజయ్య, శ్రీనివాస్, లచ్చయ్య, సతీశ్, నర్సయ్య, చంద్రయ్య, పురుషోత్తం, చిలుకమ్మ, శంకరమ్మ పాల్గొన్నారు.

ఓదెల: సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు తహసీల్దార్ యాకయ్యకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా, పంచాయతీ కార్మికుల మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి నాగయ్య పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: డిమాండ్స్ డే సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ జాహెద్‌పాషాకు బుధవారం సీఐటీయూ నాయకులు అంబాల లక్ష్మన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి రాజేందర్, ఎస్ఎఫ్ఐ సురేశ్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఫారం 16 పంపిణీ

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు, గత సంవత్సరం వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు 2023–24కి సంబంధించిన ఆదాయ పన్ను ఫారం–16ను సంబంధిత గనులు, విభాగాధిపతులకు అందజేశామని ఆర్జీ–3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫారం–16లో పొందుపర్చిన వివరాలతో ఈ నెల 31వ తేదీలోగా తప్పనిసరిగా సంబంధిత ఆదాయపన్ను శాఖ వారి వెబ్‌సైట్‌లో ఆదాయ పన్ను రిటర్న్ ఫైల్ చేసుకోవాలన్నారు.

మూడు డివిజన్లలో సోలార్ వీధిదీపాలు

గోదావరిఖని: ఆర్జీ–1 సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక 10, 11, 12వ డివిజన్లలో సోలార్ వీధిదీపాలు ఏర్పాటు చేసినట్లు ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. సంస్థ సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాగా బుధవారం వీటిని ప్రారంభించారు. అధికారులు ఆంజనేయప్రసాద్, ఎం.వీరారెడ్డి, సెక్యూరిటీ అధికారి ఉమేశ్, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, పెద్దెల్లి తేజస్విని, బొడ్డు రజిత పాల్గొన్నారు.

తండా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మోతీలాల్ నాయక్

ధర్మారం: ధర్మారం మండలం బంజరుపల్లి తండా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మోతీలాల్ నాయక్‌ను సంఘం సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బి.రాజునాయక్, ఉపాధ్యక్షుడిగా బి.రాజు, కోశాధికారిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ధర్మారం: మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌శెట్టి, రీజన్ చైర్‌పర్సన్ రాజేందర్, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి, సభ్యులు మల్లేశం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గీట్ల జనార్దన్‌రెడ్డి జయంతి

మంథని: బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ రెడ్డిదని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. జనార్దన్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంథని వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

జనక్ ప్రసాద్‌కు సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: మినిమమ్ వేజ్‌బోర్డ్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జనక్‌ప్రసాద్‌ను బుధవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.


సమస్యలు పరిష్కరించండి

రామగిరి: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం సింగరేణి సీఅండ్ఎండీ బలరాం నాయక్‌కు ఐఎన్‌టీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఅండ్ఎండీకి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ బండ కిరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పెద్దపల్లిరూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. పెద్దపల్లిలోని భవన నిర్మాణ కార్మికులకు బుధవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

'ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం'



బ్యాగులు అందజేస్తున్న యూత్‌క్లబ్ సభ్యులు

ఓదెల: 'ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం' అని హరిపురం యూత్ సభ్యులు పిలుపునిచ్చారు. మండలంలోని హరిపురం ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు కొలనూర్‌కు చెందిన కానిస్టేబుల్ యాసం సాగర్ అందజేసిన 50స్కూలు బ్యాగులను స్థానిక యూత్ సభ్యులు బుధవారం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సాయం అందించాలని యాసం సాగర్, యూత్ సభ్యులు కోరారు. హెచ్ఎం మహేందర్‌రెడ్డి, సభ్యులు కాసారపు మహేశ్, రాజోజుల శివకుమార్, గడ్డం బన్ని, అట్టెపల్లి మధు, బండి అనిల్, ఉదయ్, టీచర్లు పాల్గొన్నారు.

ఐదులక్షల మొక్కలు నాటడమే ధ్యేయం



మొక్క నాటుతున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ఈఏడాది వర్షాకాలంలో ఐదులక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. సెంట్రల్‌నర్సరీలో బుధవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2.5 లక్షల మొక్కలను ఓబీడంప్ యార్డులపై, మిగతా మొక్కలను ఉద్యోగులకు, అవసరం ఉన్నవారికి అందించేందుకు సిద్ధం చేశామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అధికారులు రామ్మోహన్, సీహెచ్.లక్ష్మీనారాయణ, ఆంజనేయప్రసాద్, అభిలాష్, వీరారెడ్డి పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణకు మరో సకలజనుల సమ్మె



ధర్నా నిర్వహిస్తున్న జేఏసీ నాయకులు

గోదావరిఖని: సింగరేణి సంస్థను పరిరక్షించేందుకు మరో సకలజనుల సమ్మెకు సిద్ధంగా ఉన్నామని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆర్జీ–1 జీఎం ఆఫీస్ ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య మాట్లాడుతూ బొగ్గు బ్లాకులకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను కలుపుకుని ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. నాయకులు మెండె శ్రీనివాస్, తోకల రమేశ్, కె.విశ్వనాథ్, మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, ఆరెల్లి పోశం, తోట నరహరి, మహేశ్, గజేంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామగిరి: రాష్ట్రంలో బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆర్జీ–3 జీఎం కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో బొగ్గు బ్లాకులు కేంద్రం పరిధిలోకి వెళ్లాయని విమర్శించారు. రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి స్పందించి రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం.ఆర్‌సీ రెడ్డి, జూపాక రాంచందర్, విజయ్ కుమార్‌రెడ్డి, డి.కొమురయ్య, కుమార్, వెంకటేశ్వర్లు, గండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సింగరేణిలో మూడోరోజుకు చేరిన రిలేదీక్షలు



నిరాహార దీక్షలో ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని: బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరుతూ ఆర్జీ–1, 2 ఏరియాల్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించారు. నాయకులు కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, గౌతం గోవర్ధన్ పాల్గొన్నారు. ఆర్జీ–2 ఏరియాలో నిర్వహించిన రిలే దీక్షల్లో నాయకులు ఎల్.ప్రకాశ్, రాజరత్నం, జిగురు రవీందర్, ఎజ్జ రాజయ్య, శ్యాంసన్, రాజేంద్రప్రసాద్, రమేశ్, నజీముద్దీన్‌ఖాన్ పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసం షీటీం

యైటింక్లయిన్‌కాలనీ: మహిళల భద్రత కోసం షీటీం పనిచేస్తుందని జిల్లా షీటీం ఇన్‌చార్జి ఎస్సై రాజేందర్ ప్రసాద్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం వారి సిబ్బందితో కలిసి షీటీంపై అవగాహన కల్పించారు. ఎవరైనా బాలికలతో, మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పాటు షీటీం వాట్సాప్ నంబర్ 63039 23700కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి వారి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. షీటీం పోలీసులు సురేశ్, స్నేహలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

కమాన్‌పూర్: వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా తగు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వానాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా గ్రామాల్లో సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాఆహన కల్పించాలన్నారు. ప్రతీ గ్రామంలో మొక్కలు నాటాలన్నారు. తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శేషయ్యసూరి, ఏపీవో లావణ్య, కార్యదర్శులు, ఉపాధి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేద్దాం



మాట్లాడుతున్న గోమాస శ్రీనివాస్

జ్యోతినగర్: బీజేపీ బలోపేతానికి సమష్టిగా కృషిచేద్దామని పార్టీ రాష్ట్ర నాయకుడు గోమాస శ్రీనివాస్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండంలో నియోజకవర్గ సమీక్ష సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. బీజేపీ గెలుపు కోసం పనిచేసిన ప్రతీ ఒక్క కార్యకర్తకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డుసభ్యులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా పోటీ చేయాలని కోరారు. స్థానికంగా ఉన్న సమస్యలను గురించి ప్రశ్నించే బాధ్యత పెంచుకోవాలని, రాబోయే 6 నెలలు పార్టీ కోసం ప్రజల్లోకి వెళ్లి శక్తి వంచన లేకుండా కష్టపడాలని సూచించారు. సమావేశంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గాండ్ల ధర్మపురి, కందుల సంధ్యారాణి, చల్లా నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, గుండబోయిన లక్ష్మణ్, సంజీవ్, పిడుగు కృష్ణ, మిట్టపల్లి సతీశ్‌కుమార్, జిల్లా, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఒకటో డివిజన్‌లో బోర్ వేయించిన ఎమ్మెల్యే

రామగుండం: ప్రజాపాలనలో భాగంగా ఇటీవల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ పట్టణ పరిధిలోని 1, 20, 21, 22వ డివిజన్లలో పర్యటించారు. ఒకటో డివిజన్ పరిధిలోని ముస్తాఫానగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందంటూ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే రెండురోజుల వ్యవధిలోనే బోర్‌వెల్ వేయించారు. డివిజన్ సమస్యలపై సత్వరమే స్పందించిన ఎమ్మెల్యేకు మాజీ కార్పొరేటర్ నస్రీన్‌బేగం, మైనార్టీ నాయకులు తౌఫిక్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.